ప్రజాక్షేమం కోరే బీఆర్ఎస్‌కే మద్దతివ్వాలి

ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్

కుత్బుల్లాపూర్: ప్రజా సంక్షేమం కోసం పాటు పడే బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని.. తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్ అన్నారు. సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే హాజరు కాగా సేవాలాల్ బంజారా అసోసియేషన్ సంఘం సభ్యులు పూర్తి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.



ఎమ్మెల్యేకు ఏకగ్రీవ తీర్మాన పత్రాలు అందజేస్తున్న పలు కాలనీల ప్రతినిధులు

- ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ... తన హయాంలో కుత్బుల్లాపూర్‌లోని అన్ని డివిజన్లలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిలో మహిళలు, యువకులు కీలకమన్నారు. మహిళా శక్తి, యువ శక్తి ముందు ఏ దుష్టశక్తి కూడా నిలవలేదన్నారు. ప్రతిపక్షాలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయని తెలిపారున.
- నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం పనిచేసే తనను అత్యధిక మెజారిటీ గెలిపించి వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అనిల్ నాయక్, జీషాన్‌ల మిత్రబృందం, లక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సిద్దిఖ్, ఫిరోజ్, కిషన్ రావు, మధు మోహన్, అరుణ, హేమలత, షహనాజ్ బేగం, లావణ్య తదితరుల ఉన్నారు.



ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువత..

- సుభాష్‌నగర్ డివిజన్ జె.కె నగర్‌లోని ఎస్.ఎస్.కె కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కృష్ణమూర్తి నగర్, జెకె నగర్, శ్రీ సాయి వెంకటాద్రినగర్ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏకగ్రీవ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, నాయకులు శ్రీధర్, అరుణ, రాములు యాదవ్, జయరామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్, కష్ణమూర్తి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.
- చింతల్ డివిజన్ వివేకానంద నగర్‌లో ఎమ్మెల్యే వివేకానంద్ అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు తెలుపుతూ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్, శ్రీకాంత్, విజయ్, సిద్ధార్థ్, అమిత్, దీపక్ గోస్వామి, మహేష్, మల్లేష్, నరేందర్, నితిన్, పింటూ, సాయి, సంతోష, శ్రావణ్ గోసామి, వికాస్, శ్రావణ్, సంతోష్, సుజిత్, విన్ను, నిరంజన్‌తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మహమ్మద్ రఫీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి, కర్ణ కంటి మల్లేష్, మక్సూద్ అలీ, అశోక్, ప్రభాకర్ గుప్త, బాస్వరజ్, రవిశంకర్, సురేష్, గోపాల్, వరదరాజు, సాయి, శ్రీకాంత్, నిజాం సంజయ్, పీ.వెంకటేష్ గౌడ్, శేఖర్ రావు తదితరులు ఉన్నారు.



వివేకానంద్‌నగర్‌లో జరిగిన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, హాజరైన జనం



సుభాష్‌నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

- సుభాష్‌నగర్ డివిజన్ పరిధి రాజీవ్ గృహకల్పలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్, భాస్కర్, అర్జున్‌ల ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు బీర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే వివేకానంద్ వారిని సాదరంగా ఆహ్వానించారు. నాయకులు ఎం.ఎస్ వాసు, అనిత ప్రసాద్, గుబ్బల లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, శ్రీధర్, రాజలింగం, రాధాకష్ణ, నారాయణ, తారా సింగ్, శివ గౌడ్, ప్రభాకర్, శ్రీనివాస్, కై సర్ పాష, కుమార్, బాలస్వామి, దేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.
- జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొనగా పలువురు బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. వివేకానంద నగర్ మాజీ కాలనీ ప్రెసిడెంట్ బీజేపీ సత్తయ్యగౌడ్, బీఆర్ఎస్ యూత్ నాయకులు రాజుయాదవ్ ఆధ్వర్యంలో యువకులు పార్టీలో చేరగా వారికి ఎమ్మె ల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. శివ, అజయ్, సతీష్, అరవింద్, భరత్, నవీన్ రెడ్డి, ఆశిష్, దానిష్, కార్తీక్, సోమేశ్‌రెడ్డి పార్టీలో చేరారు.

నేటి నుంచి అధికారులకు శిక్షణ

జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్



సాక్షి, మేడ్చల్ జిల్లా: ఎన్నికలకు సంబంధించి మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని పీవోలు, ఏపీవోల, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లకు ఈ నెల 4, 5 తేదీల్లో ఎన్నికల శిక్షణ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్నికల శిక్షణకు అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ నెల 4, 5వ తేదీల్లో జరిగే ఎన్నికల శిక్షణలో 2,877మంది పీవోలు, 2,877మంది ఏపీవోలకు, 5,754మంది ఓపీఓలు, 520మంది మైక్రో పరిశీలకులు పాల్గొంటారని పేర్కొన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ ఆఫీసర్లు, డీఎల్ఎంటీలు, ఏఎల్ఎంటీలు, సెక్టోరియల్ ఆఫీసర్ల ద్వారా శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని అధికారులకు జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో, మేడ్చల్ నియోజకవర్గం అధికారులకు బోగారంలోని హోలిమేరీ ఇంజనీరింగ్ కాలేజీలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధికారులకు అల్వాల్లోని లయోలా కాలేజీలో, మల్కాజిగిరి నియోజకవర్గం అధికారులకు సైనిక్‌పురిలోని భవంత్ కాలేజీలో, ఉప్పల్ నియోజకవర్గం అధికారులకు రామంతాపూర్లోని జవహార్లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీలో శిక్షణ ఉంటుందన్నారు. వీరికి నోడల్ అధికారులు దేవసహాయం, కేశూరామ్ శిక్షణ ఇస్తారని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమానికి పీవోలు, ఏపీవోలు అందరూ తప్పకుండా హాజరు కావాలని, లేనట్లయితే ఆర్పీఏ ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్నికల పరిశీలకుల నియామకం

సాక్షి, మేడ్చల్ జిల్లా: శాసనసభ ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల సంఘం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాల్లోని ఐదు శాసనసభ నియోజకవర్గాలకు అబ్జర్వర్లు, వ్యయపరిశీలకులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ప్రత్యేకంగా వారిని నియమించిన పరిశీలకులు అన్నీ విషయాలను క్షుణంగా పరిశీలిస్తారన్నారు. నియోజకవర్గాల వారీగా నియమితులైన పరిశీలకుల పూర్తి వివరాలను జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు.

అసెంబ్లీ నియోజకవర్గం	అబ్జర్వర్ పేరు
మేడ్చల్	ఎస్.కె.జైన్
మల్కాజిగిరి, ఉప్పల్	పూర్వా గార్గ్
కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి	అమన్మిట్టల్
అసెంబ్లీ నియోజకవర్గం	**వ్యయ పరిశీలకులు**
మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్	ప్రేమ్పకాశ్ మీనా
కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి	నాగ్వే బాలాసాహెబ్ బాపూరావు

‘వీఈఆర్ఐటీ ’యాప్‌తో కల్తీమద్యాన్ని ఇట్టే పట్టేయొచ్చు

కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ అనిల్‌కుమార్



కుత్బుల్లాపూర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా మద్యం, గంజాయి విక్రయాలు చేపడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సీఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెంట్ విజయ్ భాస్కర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తమ సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారని అన్నారు. ఇప్పటికే పలు చోట్ల అక్రమ మద్యం, గంజాయిలను సీజ్ చేశామన్నారు. ఎన్నికల నేపథ్యంలో కల్తీ మద్యం విక్రయాలను అడ్డుకునేందుకు చర్యలు చేపట్టామని, గూగుల్ ప్లేస్టోర్ నుంచి ‘వీఈఆర్ఐటీ ’యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మద్యం సీసాలపై ఉన్న బార్‌కోడ్‌లను స్కాన్ చేయడం ద్వారా మద్యం సీసా వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ఎక్కడైనా అక్రమ మద్యం విక్రయాలు, గంజాయి వంటివి సరఫరా జరిగితే 1800–425 25 23 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిజాంపేట్: విద్యుత్ ఫీడర్‌లైన్ల నిర్వహణ, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని బాచుపల్లి ఏఈ శాంతకుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు. 11కేవీ వికాస్ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు తెలంగాణ ఇంజినీర్స్ బిల్డింగ్, ఎన్‌జేఆర్ కన్‌స్ట్రక్షన్స్, టెక్నో పోలీస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణను పర్యవేక్షిస్తున్న ఎన్నికల అధికారులు, సిబ్బంది

- కుత్బుల్లాపూర్ రిటర్నింగ్ అధికారి పులి సైదులు
- మొదటి రోజు ఒక్క నామినేషన్ రాలేదని వెల్లడి

కుత్బుల్లాపూర్: అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, పత్రాల పరిశీలన, స్క్రూట్నీలు నిర్వహించేందుకు పలువురికి బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం రిటర్నింగ్ అధికారి సైదులు ఉత్తర్వులు జారీ చేశారు. నామినేషన్ల స్వీకరణ అధికారులుగా రిటర్నింగ్ అధికారి సైదులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు వ్యవహరించనున్నారు.

- నామినేషన్ల ప్రక్రియ, స్వీకరణ, స్క్రూటీనీలు సజావుగా కొనసాగేందుకు కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌తో పాటు డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు రిటర్నింగ్ అధికారి చాంబర్ వెలుపల పర్యవేక్షించనున్నారు. నామినేషన్లలో ఏదైనా తప్పిదాలు, ఇతర సమస్యలు తలెత్తితే పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో కొంపల్లి మున్సిపల్ కమిషనర్, కుత్బుల్లాపూర్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్‌లు అందుబాటులో ఉంటారు.
- మేడ్చల్ కలెక్టరేట్‌కు చెందిన సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్ అభ్యర్థుల నుంచి సెక్యూరిటీ డిపాజిట్ స్వీకరణ, రసీదు జారీ, నామినేషన్ల రిజిస్టర్ల నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్నారు. గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ నామినేషన్ల పరిశీలన, చెక్‌లిస్ట్ నిర్వహణ చూడనున్నారు. బాచుపల్లి తహసీల్దార్, నిజాంపేట్ కమిషనర్‌లు అభ్యర్థులకు ఈ–రోల్స్ పరిశీలన, ప్రొసీజర్స్ వివరాలను సేకరించనున్నారు.
- కుత్బుల్లాపూర్ సర్కిల్ సూపరింటెండెంట్ గిరిబాబు నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులకు టోకెన్ల జారీతో పాటు వెయింటింగ్ హాల్ బాధ్యతలు చూడనున్నారు. నామినేషన్ల స్కానింగ్, అఫిడవిట్, ఈసీఐ వెబ్‌సైట్‌లో అభ్యర్థుల వివరాలు అప్‌లోడ్ బాధ్యతలను బాచుపల్లి తహసీల్దార్, కుత్బుల్లాపూర్ సర్కిల్ కంప్యూటర్ ఆపరేటర్లు వేణుగోపాల్, నరేష్‌లు చూడనున్నారు. బాచుపల్లి, దుండిగల్–గండిమైసమ్మ మండలాల తహసీల్దార్లు, ఎన్నికల డీటీ నవీన్ రెడ్డిలు ప్రతిరోజు కార్యక్రమాల రిపోర్టులు రూపొందించే బాధ్యతలు అప్పగించారు.

మొదటి రోజు నిల్..

మొదటి రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏ ఒక్క అభ్యర్థి రాలేదు. దీంతో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఎన్నికల అధికారులు అభ్యర్థుల రాక కోసం వేచి చూశారు. శనివారం నుంచి నామినేషన్లు దాఖలయ్యే అకాశముందని అధికారులు పేర్కొంటున్నారు.

ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో బీజేపీ చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్



ప్రజలు బీజేపీకే మద్దతు పలకాలి

బీజేపీ కుత్బుల్లాపూర్ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: కేసీఆర్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే బీజేపీకి ప్రజలు మద్దతు పలకాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం సుభాష్‌నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన సీనియర్ నాయకుడు సుబ్బరాజు తన అనుచరులతో కలిసి బీజేపీలో చేరగా వారికి పార్ట కండువాలు కప్పి ఆహ్వానించిన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజుకు ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణతో కేసీఆర్‌కు ఏమి చేయాలో తెలియడం లేదని, అందుకే ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలకు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు తగిన ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణాలో అత్యధికంగా బీసీలకు ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. తాము అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని స్వయానా ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారని, బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. శ్రీనివాస్, శివ సాయి, మహేష్, సత్యనారాయణ, ప్రకాష్, భరత్, సాయి, నరేష్, సాయిప్రకాష్ ,శశి రెడ్డి, ఆశిష్ సింగ్, ఓం ప్రకాష్, భవేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు, నాయకులు గుబ్బల రమణ, బొబ్బ ప్రసాద్, కుమ్మరి శంకర్, భీమరాజు, దశరథ్, కుమారస్వామి, మాల్యాద్రి మేస్త్రి, కులకర్ణి, కృష్ణంరాజు తదితరులు ఉన్నారు..



శ్రీశైలంగౌడ్‌కు మద్దతు తెలిపిన మార్వాడీ సమాజ్ నాయకులు



శ్రీశైలంగౌడ్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్‌రావు

- సుభాష్ నగర్ డివిజన్ రామిరెడ్డి నగర్ లో పర్యటించి శ్రీశైలంగౌడ్ స్థానిక కాలనీ వాసులతో సమావేశమయ్యారు. తొమ్మిదేళ్లుగా ఎమ్మెల్యే చేసిందేమీ లేదని, తనను గెలిపిస్తే కాలనీలో దీర్ఘకాలికలంగా నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సుభాష్ నగర్‌కు చెందిన హనుమాన్ కచవా ఆధ్వర్యంలో మార్వాడి సమాజ్ నాయకులు శ్రీశైలంగౌడ్‌కు మద్దతు తెలిపారు.
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చౌడ శ్రీనివాస్ రావు, నాగిళ్ల శ్రీనివాస్ లను కలిసి శ్రీశైలం గౌడ్ వారిని పార్టీలోకి ఆహ్వాంచగా తమ అనుచరులతో సంప్రదించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు.
- రంగారెడ్డినగర్ డివిజన్‌కు చెందిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ నివాసంలో సీనియర్ నేత కూన శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు అత్యధిక మెజార్టీ సాధించే దిశగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో వ్యూహాలు, ముమ్మర ప్రచారం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.
- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ కుమారుడు కూన కృష్ణగౌడ్ తన తండ్రిని గెలిపించాలని కోరుతూ రంగారెడ్డినగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు.



రంగారెడ్డినగర్ వాసులతో సమావేశమైన బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్



రంగారెడ్డినగర్‌లో ముఖ్య నాయకులతో సీనియర్‌నేత కూన శ్రీనివాస్‌గౌడ్

వినియోగదారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం

జీడిమెట్ల డీఈ నర్సింహారెడ్డి

జీడిమెట్ల: విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని జీడిమెట్ల డీఈ నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం జీడిమెట్లలోని షాపూర్‌నగర్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారులు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈ నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులకు సిబ్బంది ద్వారా ఎలాంటి పొరపాట్లు జరిగినా నేరుగా విద్యుత్ కార్యాలయంలో అధికారులను సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 21మంది విద్యుత్ వినియోగదారుల నుంచి అధికారులు ఫిర్యాదులు అందుకున్నారు. అప్పటికప్పుడు 8 ఫిర్యాదులను పరిష్కరించారు. మిగతా వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాపూర్ ఏడీఈ పి.వీరేషలింగం, జీడిమెట్ల ఏడీఈ ఎం.బాలకృష్ణ, ఏఈ విరేశలింగం జీడిమెట్ల, షాపూర్‌నగర్, డీపీపల్లి, ప్రగతినగర్, బౌరంపేటకు చెందిన విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

రేపు దసరా మిలాప్

ముషీరాబాద్: తెలంగాణ రాష్ట్ర దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 5న ఆదివారం ఉదయం దసరా మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐక్యవేదిక నాయకులు తెలిపారు. శుక్రవారం రాంనగర్‌లోని ఎస్ఆర్‌టీ పార్కులో సమావేశమై దసరా మిలాప్‌కు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు గజ్జల సూర్యనారాయణ, రూప్లా వివేకానంద, నవీన్, తిరుమలరావు, ఎం.భాస్కర్, జనార్ధన్, శేఖర్, హరీష్, బి.రమేష్, కె.మధు, ఈ.సత్యనారాయణ, అరుణ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య సోషలిజం స్థాపనే లక్ష్యం

బోద్రమోని పురుషోత్తం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రజాస్వామ్య, సోషలిజం స్థాపనే సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా లక్ష్యమని పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం అన్నారు. మత రాజకీయాలకు దూరంగా ఉంటూనే దేశంలో ఉపాధి, ఆహారం, నివాసం వంటి క్లిష్టమైన సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సూర్యనగర్‌లో సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. 1934లో లోక్‌నాయక్ డాక్టర్ జయప్రకాష్ నారాయణ స్థాపించిన సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తమ పార్టీ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.ఝాన్సీ, పి.సుజాత, ఎం.రామస్వామి, రామచందర్, సాయినాథ్, ఝాన్సీ, విద్యార్థి సంఘం నాయకులు భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉపాధి కల్పన

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పేద విద్యార్థులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పని చేస్తామని కేశవ స్మృతి సంవర్ధన సమితి అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఎలైట్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో కేశవ స్మృతి సంవర్ధన సమితి, కేశవ నిలయం బర్కత్‌పురా సహకారంతో పేద విద్యార్థులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఇచ్చే ఉచిత శిక్షణతో అనేక మంది ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎలైట్ డ్రైవింగ్ స్కూల్ అధినేత కె.ఉపేందర్, కేశవ స్మృతి సంవర్ధన సమితి ప్రతినిధులు రామచందర్, సిద్ధిరాఘవేంద్ర, సునీల్ కులకర్ణి, కొప్పారపు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

ముషీరాబాద్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 11న సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జీ గజ్జల రాజశేఖర్ మాదిగ అన్నారు. శుక్రవారం ఇందిరానగర్‌లో విశ్వరూప మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు ప్రధాని నరేంద్రమోదీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. సభకు పెద్ద ఎత్తున మాదిగ కులస్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎల్లయ్య, రాజు, శ్రీహరి, చిన్నా, బాలు, లోకేష్, రాహుల్, నరేందర్, యాదమ్మ, మైనార్టీ కమిటి నాయకులు ఇస్మాయిల్, మహ్మద్‌గౌస్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్.. పార్కింగ్ స్పాట్

రంగారెడ్డినగర్: లక్షలాది రూపాయల నిధులు వెచ్చించి బాటసారుల నడకదారి కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు పార్కింగ్‌లకు అడ్డాగా మారుతున్నాయి. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి ఏపీహెచ్‌బీ కాలనీలోని కుత్బుల్లాపూర్ జలమండలి కార్యాలయ రోడ్డులో ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్ సమీపంలోని దుకాణ సముదాయాలకు వచ్చే వారికి పార్కింగ్ స్థలంగా మారింది. సమీపంలో వాహనాల పార్క్ చేయరాదని బోర్డు ఏర్పాటు చేసినా యథేచ్ఛగా పార్కింగ్‌లకు పాల్పడుతుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఏపీహెచ్‌బీ కాలనీ జలమండలి కార్యాలయం రోడ్డులో ఫుట్‌పాత్‌పై పార్క్ చేసిన వాహనాలు